# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.07.11.2025.**

**ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కార్యాలయంలో "వందేమాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం.**

సామూహిక వందేమాతర గీతాలాపనలో పాల్గొన్న నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు, "వందే మాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆద్వర్యంలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది కలిసి దేశభక్తి గీతం "వందేమాతరం"ను ఏకస్వరంగా ఆలపించారు. అనంతరం సిబ్బందిలో జాతీయత భావాన్ని, ఐక్యతను మరింత పెంపొందేలా చేసింది. భారత్ మాతా కి జై ...అంటూ పోలీస్ అధికారులు, సిబ్బంది నినాధాలు చేశారు.

ఈ సందర్బంగా నగర పోలీసు కమిషనర్ గారు మాట్లాడుతూ........ "వందేమాతరం అనేది దేశభక్తి యొక్క నినాదం మాత్రమే కాదు, అది మన మనసుల్లో దేశమంటే ఏమిటో గుర్తుచేసే శక్తి." "వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదు, అది భారతీయుల మనసుల్లో దేశభక్తిని మేల్కొలిపిన ఆత్మీయ నినాదం. 1875 నవంబర్ 7న మహాకవి బంకించంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం తొలిసారిగా ఆయన రచించిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. ఈ గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయులలో ఆత్మవిశ్వాసాన్ని, త్యాగస్ఫూర్తిని నింపింది" అన్నారు. "వందేమాతరం అనేది మన దేశం పట్ల ఉన్న గౌరవం, ప్రేమ, మరియు సేవాస్ఫూర్తికి ప్రతీక. ప్రతి భారతీయుడు ఈ గీతం యొక్క స్ఫూర్తిని అర్థం చేసుకుని దేశ సేవలో భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితోపాటు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, సి.పి.ఓ. పరిపాలనా విభాగ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.